రేషన్ కార్డుల కోసం తప్పని ఎదురుచూపులు

- కొత్త కార్డుల జారీకి రాని గైడ్‌లైన్స్
- ముగిసిన మొదటి విడత సర్వే
- మే మొదటివారంలో రెండో విడత!
- బయోమెట్రిక్ లేనివారికి రేషన్ కట్..!

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): కొత్త రేషన్ కార్డు కోసం ప్రజలకు ఎదురుచూపులు తప్పడం లేదు. ప్రతి సంక్షేమ పథకానికి రేషన్‌కార్డు అవసరం పడడంతో పాటు ఇటీవల ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభించడంతో పేదల్లో వీటిపై మరింత ఆతృత పెరిగింది. అర్హులందరికీ రేషన్ బియ్యం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన మొదటి విడత సర్వే శుక్రవారం ముగిసింది. అధికారులు స్వయంగా దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదటి విడత సర్వే ముగిసిన కొత్త రేషన్ కార్డులు ఇప్పట్లో మంజూరు చేసేలా కన్పించడం లేదు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాచారం అందకపోవడంతో లబ్ధిదారులకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. మే మొదటి వారంలో రెండో విడత సర్వే నిర్వహిస్తామని అధికారులు చెబుతున్నారు.

కూకట్‌పల్లిలో 117 దుకాణాలు..

కూకట్‌పల్లి మున్సిపల్ పరిధిలో 117 రేషన్‌దుకాణాలు ఉన్నాయి. ఈ దుకాణాల పరిధిలో లబ్ధిదారులను గుర్తించేందుకు రెవెన్యూ ఉద్యోగులు ఈ నెల 11 నుంచి 25వ తేదీ వరకు సర్వే చేశారు. లబ్ధిదారుల ఇంటికి అధికారులు స్వయంగా వెళ్లి దరఖాస్తులను పరిశీలించారు. దరఖాస్తులు వేల సంఖ్యలో ఉండడంతో మొదటి విడతలో సర్వే పూర్తి కాలేదు. దీంతో మే మొదటి వారంలో రెండో విడత సర్వే నిర్వహిస్తామని అధికారులు చెబుతున్నారు.



కూకట్‌పల్లి మండలంలో దరఖాస్తుదారుల ఇంటికెళ్లి సర్వే చేస్తున్న రెవెన్యూ ఉద్యోగి

సర్వే ముగిసినా..

మొదటి విడతలో రేషన్ దరఖాస్తుల సర్వే ముగిసినా.. వారికి ఇప్పట్లో కొత్త కార్డులు మంజూరు చేసేలా కనిపించడం లేదు. ప్రస్తుతానికి 12వేల మంది లబ్ధిదారులకు కొత్తగా బియ్యం ఇచ్చేందుకు రెడీగా ఉన్నప్పటికీ, ప్రభుత్వం నుంచి పూర్తి గైడ్‌లైన్స్ రాకపోవడంతో ఎటూ తేల్చుకోలేకపోతున్నామని అధికారులు పేర్కొంటున్నారు. కార్డు ఉండి పిల్లల పేర్లను నమోదు చేసుకున్న వారికి మాత్రం మే నెల నుంచి బియ్యం పంపిణీ చేయాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. సిబ్బంది కొరత వల్ల క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులకు కార్డులు మంజూరు చేయడానికి ఇంకాస్త సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా బయోమెట్రిక్ లేనివారికి రేషన్ బియ్యం కట్ చేయాలని చూస్తున్నట్టు సమాచారం.

త్వరలోనే సర్వే పూర్తి

అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కూకట్‌పల్లి, బాలానగర్ మండలాల పరిధిలో తొలిదశ సర్వే ముగిసింది. సిబ్బంది కొరత కారణంగా పూర్తి సర్వే ముగియలేదు. త్వరలోనే మండలానికి రెండు, మూడు బృందాలు పంపించి సర్వే పూర్తి చేయిస్తాం. - **శ్రీనివాస్‌రెడ్డి, సివిల్ సప్లయ్ చెకింగ్ ఇన్‌స్పెక్టర్, కూకట్‌పల్లి**



సమావేశంలో పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే కృష్ణారావు

రజతోత్సవ సభకు తరలిరండి

కూకట్‌పల్లి, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ 25ఏళ్ల ప్రస్థానం, భవిష్యత్తులో తీసుకోబోయే నిర్ణయాలపై ఈ నెల 27న కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారని చెప్పారు. సభకు ప్రతి కాలనీ నుంచి పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. సభకు వచ్చేవారి కోసం కోఆర్డినేటర్లను నియమించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. కూకట్‌పల్లికి సతీశ్ అరోరా, బోయినపల్లికి దినేశ్‌నాయుడు, బాలానగర్‌కు వీరాం జేయచారి, బొట్టు విష్ణు, ఫతేనగర్‌కు తిరుపతిరావు, శ్రీనివాస్, మూసాపేటకు సర్వేశ్వర్‌రావు, బాలాజీనగర్‌కు గోపి, కేపీహెచ్‌పీకి సాయి, కూకట్‌పల్లికి సురేశ్ కుమార్, బేగంపేటకు రాధాకృష్ణలను నియమించినట్లు ఆయన తెలిపారు.

యూజీడీ పనుల్లో వేగం పెంచండి



డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): ఎస్టీపీలకు కలిపే భూగర్భ డ్రైనేజీ పనుల్లో వేగం పెంచాలని అధికారులు, కాంట్రాక్టర్‌ను కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆదేశించారు. ఈ మేరకు జలమండలి మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, కాంట్రాక్టర్‌తో కలిసి శుక్రవారం కేపీహెచ్‌బీ ఏడో ఫేజ్, ఇందూ అపార్ట్‌మెంట్స్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. డ్రైనేజీ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు.

మలేరియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



బాలానగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

బాలానగర్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): మలేరియా వ్యాధి సోకకుండా అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ ఆరోగ్యకేంద్రం వైద్య సిబ్బంది ప్రజలకు సూచించారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం బాలానగర్‌లోని పలు బస్తీలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా వ్యాధిపై అవగాహన కల్పించారు. ఎనాఫిలస్ అనే దోమ వల్లే మలేరియా వ్యాధి వస్తోందని, దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. చలి, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో బాలానగర్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ పద్మావతి, రాజ్యలక్ష్మి, సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాంచందర్‌యాదవ్

చలివేంద్రాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

గచ్చిబౌలి, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): వేసవిని దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛంద సేవా సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర బీసీ సంఘం నాయకుడు బేరీ రాంచందర్ యాదవ్ అన్నారు. గుల్‌మోహర్ పార్కు కాలనీ ప్రధాన ద్వారం వద్ద ఎన్ఎన్ రెడ్డి టెక్స్‌టైల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో తాగునీటి కోసం బాటసారులు, కార్మికులు ఇబ్బందులు పడుతుంటారని, అలాంటి వారికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు.



ఇంటర్ బోర్డు అధికారులకు వినతిపత్రం ఇస్తున్న హెచ్‌సీయూ తెలుగు శాఖ అధ్యాపక బృందం

'తెలుగును నిర్లక్ష్యం చేయడం సరికాదు'

రాయదుర్గం, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): ఇంటర్‌లో తెలుగు సబ్జెక్టు స్థానంలో సంస్కృతం తీసుకొస్తున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యాపక బృందం శుక్రవారం ఇండర్మీడియట్ బోర్డు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగును నిర్లక్ష్యం చేసే చర్యలు సరికాదన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీయూ ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు, ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య ఎం.గోనానాయక్, ఆచార్య త్రివేణి వంగరి, డాక్టర్ భూక్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- ఎమ్మెల్యే కృష్ణారావు
- మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో సెల్‌వెల్ ఫౌండేషన్ సహకారంతో శిక్షణ పొందిన మహిళలకు శుక్రవారం కుట్టు మిషన్లను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా బ్యాంక్ ఏర్పాటుకు కృషి చేస్తున్నానని, అందుకు నాలుగువేల గజాల స్థలం కేటాయించమని కలెక్టర్‌కు లేఖ రాసినట్టు చెప్పారు. ప్రభుత్వ అనుమతులు రాగానే భవనం నిర్మించి మహిళలకు స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామన్నారు. ఇప్పటికే నియోజకర్గంలో ఆరువేల మందికి శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్లు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మర్ చెరుకు కుమారస్వామి, బొడ్ల గోపాలకృష్ణ, కృష్ణమూర్తి, కచిన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం..

కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. మూసాపేట మోతినగర్, పాండురంగానగర్ పార్కు సమీపంలో సాదురాం ఆస్పత్రివారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఐ విజన్ సెంటర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజలకు సేవ చేస్తున్న ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. ప్రతి నెల రెండో, నాలుగో శుక్రవారం ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లు నిర్వహిస్తామని లయన్స్ క్లబ్ ప్రతినిధులు, సాదురాం ఆస్పత్రి ప్రతినిధులు తెలిపారు కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ ప్రేమ్‌కుమార్, సాదురాం ఆస్పత్రి చైర్మన్ హరీశ్, కార్యదర్శి కిషోర్, లయన్స్ క్లబ్ సభ్యులు టీవీ సుబ్బారావు, నాగరాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

వృద్ధుడి అదృశ్యం



సత్తయ్య

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): వాకింగ్‌కు వెళ్లిన వృద్ధుడు అదృశ్యమైన సంఘటన శుక్రవారం కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సుమిత్రానగర్‌లో నివాసముంటున్న సత్తయ్య (65) శుక్రవారం ఉదయం సెల్‌ఫోన్ తీసుకెళ్లకుండా వాకింగ్‌కు వెళ్లాడు. ఎంతకీ ఇంటికి రాకపోవడంతో తెలిసివారి వద్ద, బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు కూకట్‌పల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి. హాజరైన నియోజకవర్గ ఇన్‌చార్జీలు, పార్టీ సీనియర్ నాయకులు

పార్టీ బలోపేతానికి నాయకులు కృషి చేయాలి

ఓల్డుబోయినపల్లి, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు మరింత కృషి చేయాలని మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి సీనియర్ నేతలకు సూచించారు. ఓల్డుబోయినపల్లి డివిజన్ ఆర్‌ఆర్ నగర్‌లోని తన నివాసంలో శుక్రవారం నియోజకవర్గ ఇన్‌చార్జీలు, సీనియర్ నాయకులతో సమావేశమయ్యారు.పార్టీ బలోపేతం, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, నియోజకవర్గాల వారీగా విస్తృత స్థాయి సమావేశాల నిర్వహణ, తదితర అంశాలపై చర్చించారు. ఈ నెల 30న కూకట్‌పల్లి పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్టు వారు తెలిపారు. సమావేశంలో జిల్లా అబ్జర్వర్ పారిజాత నర్సింహారెడ్డి, కూకట్‌పల్లి, ఉప్పల్, మేడ్చల్-మల్కాజిగిరి ఇన్‌చార్జిలు బండి రమేశ్, భూపతి రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీశైలంగౌడ్, జంగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

లులు మాల్‌లో చాక్లెట్ ఫెస్టివల్ ప్రారంభం



చాక్లెట్ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న బాలనటుడు రేవంత్

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): లులుమాల్‌లో చాక్లెట్ ఫెస్టివల్‌ను బాలనటుడు రేవంత్ శుక్రవారం ప్రారంభించారు. వచ్చే నెల 4 వరకు ఈ ఫెస్టివల్ ఉంటుందని లులు రీజనల్ డైరెక్టర్ అబ్దుల్ ఖదీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లులు మాల్‌లో తొలిసారిగా మూడు రోజుల పాటు నిర్వహించనున్న కోకోమిలన్ యాక్టివిటీని ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో లులు మాల్ ఆర్ఎం మహమ్మద్ షరీఫ్, జీఎం విమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి.. పేదలకు వరం

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- రూ.24.16 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

హైదర్‌నగర్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి పేదలకు వరం అని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం హైదర్‌నగర్‌లోని తన కార్యాలయంలో 55 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.24.16 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, వెంకటేష్‌గౌడ్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి అని కొనియాడారు. పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, కోనేరు ప్రసాద్, ఎండీ ఇబ్రహీం, మారేళ్ల శ్రీనివాస్, ధాత్రిగౌడ్, చంద్రారెడ్డి, చిట్టిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, పురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే గాంధీ

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రాయదుర్గం: గచ్చిబౌలి డివిజన్‌లో శనివారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ స్థానిక కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, అధికారులతో కలిసి శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.2.07 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు.

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మూడు డివిజన్లల్లో శనివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఓ ప్రకటనలో తెలిపారు. రూ.8.50 కోట్లతో సీసీ రోడ్లు, మురుగునీటి కాలువలు, యూజీడీ లైన్లు వేసేందుకు పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్పొరేటర్లు , జీహెచ్ఎంసీ అధికారులు హాజరవుతారన్నారు.



కేపీహెచ్‌బీకాలనీ: మౌనం పాటిస్తున్న న్యాయవాదులు



కూకట్‌పల్లి: ఉగ్రవాదుల దాడికి నిరసనగా ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న మైనార్టీలు

ఉగ్రవాదుల దాడులు హేయం

పలు ప్రాంతాల్లో కొవ్వొత్తుల ర్యాలీ

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): జమ్మూకశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని శుక్రవారం కూకట్‌పల్లి కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ద గోవర్ధన్ రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, సైఫుల్లా షరీఫ్, బీవీఎస్ఎల్ లత, అఖిల, కల్యాణి, పద్మావతి, శ్రీకాంత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో..

కూకట్‌పల్లి: ఉగ్రవాదుల దాడిలో అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలనీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు వడ్డెపల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. కూకట్‌పల్లిలోని రామాలయం నుంచి తాంధ్రపాపారాయుడు సర్కిల్ వరకు బీజేపీ ఓబీసీ మోర్చా నాయకుడు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం కొవ్వొత్తుల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగరాజు, డివిజన్ అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, కృష్ణప్రియ, దుర్గాప్రసాద్‌రావు, చంద్రప్రకాశ్ రెడ్డి, పార్టీ నాయకులు, కరసేవకులు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి జమామసీద్ నుంచి బీజేపీ కార్యాలయం మీదుగా ప్రధానరోడ్డులో శుక్రవారం మైనార్టీలు ర్యాలీ నిర్వహించారు. మృతుల కుటుంబాల సభ్యులకు జమామసీద్ అధ్యక్షుడు షమీమ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ర్యాలీలో జమామసీద్ కమిటీ సభ్యులు ఉపాధ్యక్షుడు జావిద్, ప్రధాన కార్యదర్శి పయాజ్, కోశాధికారి అజార్, జహంగీర్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ర్యాలీ

ఫతేనగర్‌లో..

ఫతేనగర్: ఉగ్రవాద దాడిలో మృతి చెందిన పర్యాటకుల ఆత్మశాంతికై ఫతేనగర్ పైప్‌లైన్ రోడ్డు రామాలయం కమాన్ నుంచి ఫతేనగర్ వరకు కుల సంఘాలు, కాలనీ సంక్షేమ సంఘాలు, యువజన సంఘాల నాయకులు శుక్రవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్దాపురం కృష్ణాగౌడ్, నాయకులు శేఖర్‌గౌడ్, వాసు, స్వామి, సోమేశ్, నరేందర్ గౌడ్, చిన్నస్వామి, మధుసూదన్, శ్రీనివాస్‌రెడ్డి, విజయ్ నాగేశ్వర్‌రావు, దేవత నర్సింగ్‌రావు, సుధీర్‌స్వామి, దేవతానర్సింగ్‌రావు, స్వామి, మూర్తి స్వామి, సూర్యకిరణ్, రమణస్వామి పాల్గొన్నారు.



ఫతేనగర్: ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

బాలానగర్ కల్యాణ్‌నగర్‌లో..

బాలానగర్ డివిజన్ కల్యాణ్‌నగర్‌కు చెందిన కల్యాణ్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు శుక్రవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో..

కూకట్‌పల్లి దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో వై జంక్షన్ అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదులను వెంటనే పట్టుకుని శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

భ్రమరాంబ దేవికి ప్రత్యేక పూజలు

చందానగర్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): చందానగర్ శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయం ప్రాంగణంలోని భ్రమరాంబదేవికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకం, అర్చనలు పుష్పాలంకరణ చేశారు. ఆలయ ఫౌండర్ చైర్మన్ రమణమూర్తి రూ. 5 లక్షలతో ప్రత్యేకంగా తయారు చేయించిన బంగారు చీరలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.



పుష్పాలంకరణలో భ్రమరాంబ అమ్మవారు

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 13, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 35, బజ్జిమిర్చి 28, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజీ 10, బీన్స్ 75, క్యారెట్ 19, గోబీపువ్వు 18, దొండకాయ 18, చిక్కుడు కాయ 55, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 17, క్యాప్సికం 45, ఆలుగడ్డ 26, కీర 20, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 15, కంద 85, ఉల్లిగడ్డ 18, మామిడి కాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడదుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 60-70, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 60, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 90, కరివేపాకు 70, పల్లికాయ 50, లోబా 23. పైన పేర్కొన్న ధరలు శనివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



ఇంటర్ బోర్డు అధికారులకు వినతిపత్రం ఇస్తున్న హెచ్‌సీయూ తెలుగు శాఖ అధ్యాపక బృందం

'తెలుగును నిర్లక్ష్యం చేయడం సరికాదు'

రాయదుర్గం, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): ఇంటర్‌లో తెలుగు సబ్జెక్టు స్థానంలో సంస్కృతం తీసుకొస్తున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యాపక బృందం శుక్రవారం ఇంటర్మీడియట్ బోర్డు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగును నిర్లక్ష్యం చేసే చర్యలు సరికాదన్నారు. కార్యక్రమంలో హెసీయూ ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు, ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య ఎం.గోనానాయక్, ఆచార్య త్రివేణి వంగరి, డాక్టర్ భూక్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాంచందర్‌యాదవ్

చలివేంద్రాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

గచ్చిబౌలి, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): వేసవిని దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛంద సేవా సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర బీసీ సంఘం నాయకుడు బేరీ రాంచందర్ యాదవ్ అన్నారు. గుల్‌మోహర్ పార్కు కాలనీ ప్రధాన ద్వారం వద్ద ఎస్ఎన్ రెడ్డి టెక్స్‌టైల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో తాగు నీటి కోసం బాటసారులు, కార్మికులు ఇబ్బందులు పడుతుంటారని, అలాంటి వారికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ వెంకటేశ్వరరావు

దోమల నివారణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

● డాక్టర్ వెంకటేశ్వరరావు

గచ్చిబౌలి, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని జరిపారు. ఆరోగ్య కేంద్రం సిబ్బంది, జీహెచ్ఎంసీ ఎంటమాలజీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. దోమల నివారణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గత ఐదేళ్లుగా లింగంపల్లి ఆరోగ్య కేంద్రంలో ఒక్క మలేరియా కేసు కూడా నమోదుకాలేదని, అందుకు సిబ్బంది తీసుకున్న చర్యలే కారణమన్నారు. జీహెచ్ఎంసీ ఎంటమాలజీ సిబ్బంది నిత్యం దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని ఆయన ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మెడికల్ అధికారి డాక్టర్ ఉమాదీపిక, ఎంటమాలజీ ఏఈ, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హైదర్‌నగర్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): ఆదిత్యనగర్ విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆదిత్యనగర్, శుభోదయ కాలనీ, తులసీనగర్, ప్రగతినగర్ ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 3.30 నుంచి 4 గంటల వరకు అడ్డగుట్ట రోడ్ నంబర్ 1 నుంచి 7, ఫేజ్-11, భాగ్యనగర్ కాలనీ, సమత నగర్, జయనగర్, కళామందిర్ రోడ్డు ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 3.30 నుంచి 5.30 గంటల వరు భాగ్యనగర్ మెయిన్ రోడ్డులో విద్యుత్ ఉండదన్నారు.

ఎదురుచూపులు ఇంకెన్నాళ్లు?

● ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
● నిధులు మంజూరైనా ప్రారంభం కాని పనులు
● రైల్వే శాఖ అనుమతుల కోసం ఎదురుచూస్తున్న అధికారులు



ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల్సిన ప్రాంతం

చందానగర్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ సమస్యలతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ ప్రతిపాదించిన ఫ్లైఓవర్ నిర్మాణం ఎప్పుడు జరుగుతుందా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఇక్కడ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.124 కోట్లు మంజూరు చేసింది. రైల్వే అనుమతుల కోసం నాలుగు నెలల క్రితం రైల్వే అధికారులకు ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించింది. అయితే ఇంత వరకు రైల్వే శాఖ నుంచి స్పందన రాకపోవడంతో పనుల ప్రారంభానికి ముందడుగు పడటం లేదు. లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం కోసం జీహెచ్ఎంసీ, రైల్వే ఉన్నతాధికారులు అనేక సార్లు పరిశీలించి ప్రణాళికలు సిద్ధం చేశారు. 64 మీటర్ల మేర పనులను రైల్వే శాఖ చేయాల్సి ఉండగా.. మిగతా బ్రిడ్జి నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్మించాల్సి ఉంది. మొత్తం 11 పిల్లర్లతో ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించినట్లు తెలుస్తోంది. అయితే రైల్వే శాఖ నుంచి అనుమతులు వస్తే కానీ పనులు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపించడం లేదు. రైల్వే అండర్ బ్రిడ్జ్ నుంచి ఇరువైపులా 285 మీటర్ల మేర రోడ్డు నిర్మాణం చేయనున్నారు. లింగంపల్లి వైపు పోచమ్మ ఆలయం, గుల్‌మొహర్ చౌరస్తా వరకు ఇరువైపులా 100 లేదా 80 అడుగుల మేర రోడ్డు నిర్మించనున్నారు.

నిత్యం ఇబ్బందులే..

శేరిలింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిత్యం ట్రాఫిక్ జామ్‌తో వాహనచోదకులు నరకం అనుభవిస్తున్నారు. చిన్నపాటి వర్షానికే ఎగువ ప్రాంతమైన గోపి చెరువు, చాకలి చెరువుల నుంచి వచ్చే వరద నీరు అండర్ బ్రిడ్జి నుంచి వెళ్లి తారానగర్ కురగాయల మార్కెట్ వద్ద ఉన్న నాలాలో కలుస్తుంది. వరద నీటికి అవుట్‌లెట్ సరిగా లేకపోవడంతో ఇబ్బందికరంగా మారింది. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గం ద్వారా ఎక్కువగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు రాకపోకలు సాగిస్తుంటారు. గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌తో సరైన సమయానికి కార్యాలయాలకు వెళ్లలేకపోతున్నామని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



పుష్పాలంకరణలో భ్రమరాంబ అమ్మవారు

భ్రమరాంబ దేవికి ప్రత్యేక పూజలు

చందానగర్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): చందానగర్ శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయ ప్రాంగణంలోని భమరాంబ దేవికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకం, అర్చనలు పుష్పాలంకరణ చేశారు. ఆలయ ఫౌండర్ చైర్మన్ రమణమూర్తి రూ. 5 లక్షలతో ప్రత్యేకంగా తయారు చేయించిన బంగారు చీరలో భ్రమరాంబ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
● రూ.24.16 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే గాంధీ

హైదర్‌నగర్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి పేదలకు వరం అని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం హైదర్‌నగర్‌లోని తన కార్యాలయంలో 55 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.24.16 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, వెంకటేష్‌గౌడ్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి అన్నారు. పేద ప్రజలు ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, కోనేరు ప్రసాద్, ఎండీ ఇబ్రహీం, మారేళ్ల శ్రీనివాస్, ధాత్రిగౌడ్, చంద్రారెడ్డి, చిట్టిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, పురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రాయదుర్గం, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్‌లో శనివారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ స్థానిక కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, అధికారులతో కలిసి శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.2.07 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు.

గచ్చిబౌలి, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మూడు డివిజన్లల్లో శనివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఓ ప్రకటనలో తెలిపారు. రూ.8.50 కోట్లతో సీసీ రోడ్లు, మురుగునీటి కాలువలు, యూజీడీ లైన్లు వేసేందుకు పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్పొరేటర్లు , జీహెచ్ఎంసీ అధికారులు హాజరవుతారన్నారు.



అవార్డులకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కళారాజా మీడియా సంస్థ ప్రతినిధులు

రేపటి నుంచి 'ది సోషల్ మీడియా అండ్ ఫిలిం' అవార్డులకు నామినేషన్లు

● మే 20 వరకు అవకాశం

రాయదుర్గం, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): ది సోషల్ మీడియా అండ్ ఫిలిం అవార్డ్స్ (టీఎస్ఎఫ్ఏ)-2025 కోసం ఈ నెల 27 నుంచి నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు కళారాజా మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్వాహకులు శుక్రవారం ప్రకటించారు. టీఎస్ఎఫ్ఏ-2025 7వ ఎడిషన్ కర్టన్‌రైజర్ కార్యక్రమాన్ని టీహబ్‌లో నిర్వహించారు. సోషల్ మీడియా, షార్ట్ ఫిలింలలో ఉత్తమ వాటిని ఎంపిక చేసి అవార్డులను ప్రకటిస్తారు. ఈ నెల 27 నుంచి మే 20 వరకు డిజిటల్ క్రియేటర్స్, ఫిలిం మేకర్స్, ఇతర డిపార్టుమెంట్ల నుంచి అవార్డుల కోసం నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు నిర్వాహకులు కళారాజా మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో మామిడి హరికృష్ణ, శ్రీకాంత్‌యాదవ్, శ్రావణ్ కుమార్, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, వీరయ్య, విశ్వ తదితరులు పాల్గొన్నారు.

ఖరీదైన బాటిళ్లలో కల్తీ మద్యం

● బార్‌లో కల్తీ మద్యం విక్రయాలు
● నిర్వాహకులను అరెస్టు చేసిన పోలీసులు
● రూ.1.48 లక్షల విలువైన 75 బాటిళ్ల కల్తీ మద్యం స్వాధీనం



ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్న నకిలీ మద్యం బాటిళ్లు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): బార్‌లలో కల్తీ మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. ఖరీదైన మద్యం బాటిళ్లలో కల్తీ మద్యాన్ని నింపి అధిక ధరలకు విక్రయిస్తున్న ముఠాను ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. బార్ ఓనర్, మేనేజర్ సహా వారి సహాయకుడిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.48 లక్షల విలువైన 75 బాటిళ్ల నకిలీ మద్యాన్ని, 55 ఖాళీ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అయ్యప్ప సొసైటీ ప్రాంతంలో ట్రూప్స్ బార్‌ను రెన్యువల్ చేయలేదు. ఫీజు కూడా చెల్లించలేదు. కానీ బార్ నడుస్తున్నట్లు పోలీసులకు అనుమానం వచ్చింది. దాంతో రంగారెడ్డి ఏఈఎస్ జీవన్ కిరణ్ ఎక్సైజ్ సిబ్బందితో కలిసి బార్‌లోకి వెళ్లారు. బార్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్న కూకట్‌పల్లికి చెందిన సత్యనారాయణ, హెల్పర్ పునిత్ పట్నాయక్ కలిసి ఖరీదైన మద్యం బాటిళ్ల సీల్ తీసి తక్కువ ధర కలిగిన మద్యాన్ని నింపుతుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

మద్యం షాపుల్లో కొనుగోలు చేసి..

రూ.2,690 ధర కలిగిన జెమ్‌సన్ బాటిల్‌లో రూ. 1000 ధర కలిగిన ఓక్స్‌మిత్ మద్యాన్ని కలుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. బార్‌లో తనిఖీలు చేసి 75 బాటిళ్ల నకిలీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ రూ. 1.48లక్షలు ఉంటుందని వెల్లడించారు. కాగా.. మరో 55 ఖాళీ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. బార్‌ను రెన్యువల్ చేసుకోకుండా ఇతర మద్యం దుకాణాల్లో కొనుగోలు చేసి ఎక్కువ ధర కలిగిన బాటిళ్లలో నింపి విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. బార్ లైసెన్స్ ఓనర్ ఉద్యాకుమార్ రెడ్డి, మేనేజర్ సత్యనారాయణరెడ్డి, బార్‌లో పనిచేసే ఉద్యోగి పునిత్ పట్నాయక్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు ఏఈఎస్ జీవన్ కిరణ్ తెలిపారు.



సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు

రజతోత్సవ సభకు తరలిరండి

● పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే మాధవరం పిలుపు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ 25 ఏళ్ల ప్రస్థానం, భవిష్యత్తులో తీసుకోబోయే నిర్ణయాలపై ఈ నెల 27న కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారని చెప్పారు. సభకు ప్రతి కాలనీ నుంచి పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. సభకు వచ్చే వారి కోసం కోఆర్డినేటర్లను నియమించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కూకట్‌పల్లికి సతీశ్ అరోరా, బోయినపల్లికి దినేశ్‌నాయుడు, బాలానగర్‌కు వీరాంజేయచారి, బొట్టు విష్ణు, ఫతేనగర్‌కు తిరుపతిరావు, శ్రీనివాస్, మూసాపేటకు సర్వేశ్వర్ రావు, బాలాజీనగర్‌కు గోపి, కేపీహెచ్‌పీకి సాయి, కూకట్‌పల్లికి సురేశ్‌కుమార్, బేగంపేటకు రాధాకృష్ణలను నియమించినట్లు ఆయన వెల్లడించారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

● ఎమ్మెల్యే కృష్ణారావు
● మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ



కుట్టు మెషీన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో సెల్ వెల్ ఫౌండేషన్ సహకారంతో శిక్షణ పొందిన మహిళలకు శుక్రవారం కుట్టు మెషీన్లను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా బ్యాంక్ ఏర్పాటుకు కృషి చేస్తున్నానని, అందుకు నాలుగు వేల గజాల స్థలం కేటాయించమని కలెక్టర్‌కు లేఖ రాసినట్టు చెప్పారు. ప్రభుత్వ అనుమతులు రాగానే భవనం నిర్మించి మహిళలకు స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామన్నారు. ఇప్పటికే నియోజకర్గంలో ఆరు వేల మందికి శిక్షణ ఇచ్చి కుట్టు మెషీన్లు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకు కుమారస్వామి, బొడ్ల గోపాలకృష్ణ, కృష్ణమూర్తి, కచిన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం..

కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. మూసాపేట మోతీనగర్, పాండురంగానగర్ పార్కు సమీపంలో సాదురాం ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఐ విజన్ సెంటర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజలకు సేవ చేస్తున్న ప్రతినిధులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందిచారు. ప్రతి నెలా రెండు, నాలుగో శుక్రవారం ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లు నిర్వహిస్తామని లయన్స్ క్లబ్ ప్రతినిధులు, సాదురాం ఆస్పత్రి ప్రతినిధులు తెలిపారు కార్యక్రమంలో సాదురాం ఆస్పత్రి చైర్మన్ హరీశ్, కార్యదర్శి కిషోర్, లయన్స్ క్లబ్ సభ్యులు టీవీ సుబ్బారావు, నాగరాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యూజీడీ పనుల్లో వేగం పెంచండి

● కార్పొరేటర్ శ్రీనివాసరావు



డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): ఎస్టీపీలకు కలిపే భూగర్భ డ్రైనేజీ పనుల్లో వేగం పెంచాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ మేరకు జల మండలి మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, కాంట్రాక్టర్‌తో కలిసి శుక్రవారం కేపీహెచ్‌బీ ఏడో ఫేజ్, ఇందూ అపార్ట్‌మెంట్స్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. డ్రైనేజీ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు.

వృద్ధుడి అదృశ్యం



సత్తయ్య

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): వాకింగ్‌కు వెళ్లిన వృద్ధుడు అదృశ్యమైన సంఘటన శుక్రవారం కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సుమిత్రానగర్‌లో నివాసముంటున్న సత్తయ్య(65) శుక్రవారం ఉదయం వాకింగ్‌కు వెళ్లాడు. ఎంతకీ ఇంటికి రాలేదు. దీంతో తెలిసిన వారి వద్ద, బంధువుల ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో కుటుంబ సభ్యులు కూకట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. వృద్ధుడు తెల్ల చొక్కా ధరించాడని, అతనికి తెలుగు, హిందీ భాషలు వచ్చన్నారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ రామకృష్ణ సూచించారు.



కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, రంగారావు తదితరులు



అంజయ్యనగర్‌లో సగర సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న సంఘం నాయకులు, స్థానికులు

ఉగ్రమూకలను ఉరి తీయాలి

● ఉగ్రదాడిపై ప్రజల్లో పెల్లుబికిన ఆగ్రహం
● పలు ప్రాంతాల్లో నిరసన ర్యాలీలు
● ఉగ్రచర్యలను ఉపేక్షించొద్దని నినాదాలు



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు

గచ్చిబౌలి, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): పహల్గామ్‌లో ఉగ్రవాదులు చేసిన దాడి పిరికిపంద చర్య అని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్ అన్నారు. సగర సంఘం ఆధ్వర్యంలో గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో ఉగ్రదాడులను నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజజ నరమేధం సృష్టిస్తున్న ఉగ్రవాదులను పాకిస్థాన్ పెంచి పోషిస్తుందని మండిపడ్డారు. భవిష్యత్తులో మన దేశం వైపు కన్నెత్తి చూడకుండా ఉండేలా ఉగ్రమూకలను శిక్షించాలని కేంద్రాన్ని ఆయన కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

ఉగ్రదాడిని నిరసిస్తూ శేరిలింగంపల్లి సీపీఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ప్రపంచ దేశాలు ఏకమై ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని ఈ సందర్భంగా సీపీఐ నాయకులు పేర్కొన్నారు. పాకిస్థాన్ కుట్రలో భాగమే ఈ దుశ్చర్యకు కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమాయక ప్రజలను పొట్టన బెట్టుకున్న ఉగ్రవాదులను ఉరితీయాలని వారు డిమాండ్ చేశారు.

వివేకానందనగర్‌లో..

హైదర్‌నగర్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): కశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ వివేకానందనగర్ వినాయక పార్కు కాలనీ నుంచి మెయిన్ రోడ్డు వరకు కార్పొరేటర్ మాధవరం రోజాదేవి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి ప్రతి భారతీయుడి గుండెను చీల్చిందన్నారు. ఈ దారుణానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, మోహన్‌రావు, కరుణాకర్‌రావు. కె.వి.రావు, శ్రీధర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, ఆంజనేయులు, రఘు, బాబు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్ రాజీవ్ గృహకల్పలో తాగునీటికి కటకట

- వారంలో ఒక్కరోజే నల్లా నీరు సరఫరా
- అది కూడా లోప్రెషర్‌తో..
- ఒక్క డ్రమ్ నిండగానే సరఫరా బంద్
- పదిళ్లవారు కలిసి రూ. 600కు ట్యాంకర్ నీరు కొనుగోలు
- సమస్యను పరిష్కరించాలని అధికారులకు కాలనీవాసుల విజ్ఞప్తి


తాగునీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న రాజీవ్‌గృహకల్ప వాసులు

నిజాంపేట్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): తమకు వారంలో ఒక్క రోజే నల్లా నీరు సరఫరా చేస్తున్నారని, ఆ నీరు సరిపోక రోజూ రూ. 100కు డ్రమ్ నీళ్లను కొనుగోలు చేసి వాడుకుంటున్నామని నిజాంపేట రాజీవ్‌గృహకల్పవాసులు వాపోతున్నారు. నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులను వేడుకున్నా ఫలితం లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● 2009 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తమకు రాజీవ్‌గృహకల్పలో ఇళ్లు మంజూరు చేసి, తాగునీటితో పాటు ఇతర సౌకర్యాలూ కల్పించారని కాలనీవాసులు తెలిపారు. అయితే, నాలుగేళ్లుగా తాము తాగునీటితో పాటు డ్రైనేజీ సమస్యలను ఎదుర్కొంటున్నామన్నారు. రాజీవ్‌గృహకల్పలోని 27వ బ్లాక్ నుంచి 70వ బ్లాక్‌ల వరకు తాగునీటి సమస్య జఠిలంగా ఉందన్నారు.

లోప్రెషర్‌తో సరఫరా..

వారంలో ఒక్కరోజు... అది కూడా లోప్రెషర్‌తో నీటిని విడుదల చేస్తున్నారని, ఒక డ్రమ్ పట్టుకోగానే సరఫరా బంద్ అవుతోందని రాజీవ్‌గృహకల్పవాసులు తెలిపారు. ఇదేమిటని నీటిని విడుదల చేసే దుర్గయ్య అనే వ్యక్తిని అడిగితే.. తాను ఏమీ చేయలేనని సమాధానం ఇస్తున్నాడని మహిళలు ఆరోపిస్తున్నారు. తమ నుంచి ఇంటి పన్ను, నీటి బిల్లులు, లైబ్రరీ బిల్లు కూడా వసూలు చేస్తున్నారని, కనీసం తాగునీరు ఇచ్చేందుకు మాత్రం అధికారులు ముందుకు రావడం లేదని మహిళలు వాపోతున్నారు.

గత ఎన్నికలప్పుడు తమ కాలనీకి వచ్చి ఓట్లు అడిగిన ఎమ్మెల్యే ఆ తర్వాత తమ కాలనీవైపు చూడలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఖాళీ బిందెలు, నీళ్ల క్యాన్‌తో మహిళలు నిరసన వ్యక్తం చేశారు.

● ఇప్పటికైనా ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు వేసవి నేపథ్యంలో తమ కాలనీలో నీటి కష్టాలు తీర్చేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు.

నీటి బిల్లు కట్టించుకుంటున్నారు



నిజాంపేట్ రాజీవ్‌గృహకల్పలో 72 నుంచి 103 బ్లాక్‌ల వరకు వారంలో ఒక్క రోజు కూడా సరిగా నీరు రావడం లేదు. విధి లేని పరిస్థితిలో డ్రమ్‌కు రూ. 100 లు ఇచ్చి నీటిని కొనుగోలు చేస్తున్నాం. ఇంట్లో ఐదుగురు ఉంటే ఆ నీరు సరిపోవడం లేదు. కనీసం రెండ్రోజులకు ఒకసారైనా నీటిని విడుదల చేయాలని కోరుతున్నా. - సునీత, రాజీవ్‌గృహకల్ప

మాకు వచ్చే నీటిని అమ్ముకుంటున్నారు



రాజీవ్‌గృహకల్పలో 31,32 డివిజన్‌ల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. 16 ఏళ్ల పాటు రోజు విడిచి రోజు వచ్చిన తాగునీరు ఇప్పుడు వారంలో ఒక్కరోజు కూడా రావడంలేదు. మాకు సరఫరా చేయాల్సిన నీటిని ట్యాంకర్లలో నింపి అపార్టుమెంట్ వారికి అమ్ముకుంటున్నారు. మా కాలనీలోని నీటి సమస్యను పరిష్కరించకపోతే వారం రోజుల్లో జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తాం.

- డి. మార్తామ్మ, రాజీవ్‌గృహకల్ప

కాలనీలో బోర్లు లేవు



మా రాజీవ్‌గృహకల్పలో బోర్లు లేవు. గత కొన్నేళ్లుగా మా కాలనీకి నీటి సరఫరా సక్రమంగా జరగడంలేదు. మాకు ట్యాంకర్ నీటిని నింపుకొనే సామర్థ్యం గల సంపులు లేవు. పది ఇళ్లవాళ్లం కలిస్తేనే ట్యాంకర్ నీటిని రూ. కొనుగోలు చేసి డ్రమ్‌ల్లో నింపుకొనే పరిస్థితి. కావున మా కాలనీలో నీటి సమస్య పరిష్కారానికి అధికారులే మార్గం చూపాలని వేడుకుంటున్నా.

- ధనలక్ష్మి, రాజీవ్‌గృహకల్ప



గణేష్‌నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంటమాలజీ సిబ్బంది

మలేరియా అవగాహన ర్యాలీ

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని గణేష్‌నగర్‌లో ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. షా థియేటర్ నుంచి గణేష్‌నగర్, కల్పనా సొసైటీ తదితర ప్రాంతాల్లో ఏఈ ఉమారాణి ఆధ్వర్యంలో మలేరియా ఎలా వ్యాపిస్తుంది, నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది ప్రజలకు తెలియజేశారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు, ఖాళీ డబ్బాలు లేకుండా చూసుకుంటే దోమలు వృద్ధి చెందవని, మలేరియా బారిన పడకుండా ఉండొచ్చని ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరి, హన్మంతు, రమణయ్య, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.


బాల్‌రెడ్డినగర్ పార్కులో దోమల నివారణ మందును పిచికారీ చేస్తున్న ఎంటమాలజీ సిబ్బంది

దోమల నివారణకు రసాయనాల పిచికారీ

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో దోమలు విజృంభిస్తుండటం, ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా 'మలేరియాతో జర జాగ్రత్త' అనే శీర్షికతో శుక్రవారం ఆంధ్రజ్యోతి ప్రచురించిన ప్రత్యేక కథనానికి అధికారులు స్పందించారు. ఏఈ ఉమారాణి ఆదేశాల మేరకు ఎంటమాలజీ విభాగం సిబ్బంది బాల్‌రెడ్డినగర్ టీపార్కులో నీటి నిల్వలు, చెత్త కుప్పలున్న ప్రాంతంలో దోమల నివారణ కోసం రసాయనాలను చల్లారు. దోమల నివారణకు ఆంధ్రజ్యోతి చేసిన కృషిని స్థానికులు అభినందించారు.


పార్కు స్థలంలో పార్కింగ్ చేసిన కార్లు, ద్విచక్ర వాహనాలు

పార్కు స్థలంలో అక్రమ పార్కింగ్

● స్కూల్ యాజమాన్యంపై కమిషనర్‌కు స్థానికుల ఫిర్యాదు

నిజాంపేట్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతినగర్‌లోని సర్వే నెంబరు 178,179లో దాదాపు రెండు ఎకరాల పై చిలుకు స్థలంలో పార్కు ఉండేది. సమీపంలోనే ఉన్న ప్రగతి సెంట్రల్ పాఠశాల వారు పార్కు స్థలాన్ని దశాబ్ద కాలంగా ప్లే గ్రౌండ్, స్కూల్ బస్సులు, టూ వీలర్ పార్కింగ్‌గా వాడుకుంటున్నారు. 2021లో అప్పటి కమిషనర్‌కు స్థానికులు ఫిర్యాదు చేయగా, స్పందించిన ఆయన పార్కు స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించడంతో పాటు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి గేటు కూడా పెట్టించారు. అయితే, ఏడాది కాలంగా ప్రగతి స్కూల్ వారు మళ్లీ తమ బస్సులు, ద్విచక్ర వాహనాలను పార్క్ స్థలంలో పార్కింగ్ చేయడమే కాకుండా అప్పటి కమిషనర్ పెట్టిన గేటు, వాకింగ్ ట్రాక్‌లను ధ్వంసం చేశారు. ఈ నేపథ్యంలో పార్కు స్థలంలో మట్టిపోసి అక్రమంగా వినియోగిస్తున్న స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని నిజాంపేట్ కమిషనర్ సాబేరు అలీకి ఆకుల సతీష్, ఎల్లస్వామి, మధు, శివ, రాజు, రవి, చంద్రశేఖర్లు వినతి సమర్పించారు. పార్కు ను అభివృద్ధి చేసి అక్కడ ఉన్న స్విమ్మింగ్‌పూల్‌ను వాడుకలోకి తీసుకురావాలని వారు కమిషనర్‌ను కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పేట్‌బషీరాబాద్ ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల విద్యుత్ సబ్-స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ జ్ఞానేశ్వర్ తెలిపారు. పైప్‌లైన్ రోడ్డు, జీడిమెట్ల గ్రామం, సీఎంఆర్ స్కూల్ లైన్ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 9 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు. ఎస్టీ ఆన్స్ స్కూల్, వెనెవా ఆస్పత్రి, ఎన్‌సీఎల్ కాలనీ, శ్రీవెన్ ఎవెన్యూ గేట్ నెంబరు -3 ప్రాంతాల్లో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5.30 వరకు కరెంట్ సరఫరాను నిలిపివేస్తామని ఏఈ పేర్కొన్నారు.

గాజులరామారం సబ్‌స్టేషన్ పరిధిలో..

గాజులరామారం: విద్యుత్ సబ్-స్టేషన్ శ్రీరామ్‌నగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలోని శ్రీరామ్‌నగర్ ఏ-బీ, భాస్కర్ బస్తీల్లో శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, ఉషోదయ ఫీడర్ పరిధిలోని దేవేందర్‌నగర్, శివసాయిహిల్స్ వీనస్ రాక్ ఎన్‌క్లేవ్, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, కట్టమైసమ్మ బస్తీల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ చైతన్యభార్గవ్ తెలిపారు. అలాగే, కైలాస్‌హిల్స్ 11కేవీ ఫీడర్ పరిధిలోని షిరిడీ హిల్స్ కైలాస్‌హిల్స్, శ్రీవెన్ హిల్స్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 4.30 వరకు కరెంట్ సరఫరా ఉండదని ఏఈ తెలియజేశారు.


వివేకానందనగర్‌లో ప్యాచ్‌వర్క్ చేయకుండా వదిలేసిన రోడ్డు

రోడ్డుకు ప్యాచ్‌వర్క్ చేయండి

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్‌లో అంతర్గత రహదారులు దయనీయ స్థితిలో ఉన్నాయి. గతంలో భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్‌లను వేయించిన అధికారులు ప్యాచ్‌వర్క్ చేయకుండా వదిలేశారు. దీంతో ఆ మార్గంలో వెళ్లే వాహనదారులు, పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారు. అదుపుతప్పి పడిపోతున్నారని, రోడ్డుకు ప్యాచ్‌వర్క్ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పగలే విద్యుత్ దీపాల వెలుగు!


వివేకానందనగర్ రోడ్ నెం. 10లో పగటిపూట వెలుగుతున్న స్ట్రీట్‌లైట్

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : చింతల్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్‌లో విద్యుత్ దీపాలు పట్టపగలే వెలుగుతున్నాయి. వేసవి కాలంలో విద్యుత్ ఎక్కువ వాడటం వల్ల కొరత ఉంటుందని, విద్యుత్‌ను పొదుపుగా వాడాలని ప్రజలకు సంబంధిత అధికారులు నీతి సూక్తులు చెబుతుంటారు. అయితే వివేకానందనగర్‌లో మాత్రం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ వృథా అవుతోంది. టైమర్ సెట్ చేయకపోవడంతో రాత్రి, పగలు తేడాలేకుండా వీధి దీపాలు వెలుగుతున్నా యని స్థానికులు చెబుతున్నారు. టైమర్‌ను సెట్ చేసి విద్యుత్ వృథా కాకుండా చూడాలని వారు కోరుతున్నారు.

పారిశుధ్య కార్మికులకు వెంటనే వేతనాలు ఇవ్వాలి

● బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మల్లారెడ్డి


పారిశుధ్య కార్మిలకు సాంఘీభావం తెలుపుతున్న బీజేపీ నాయకులు

దుండిగల్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు వెంటనే వేతనాలు ఇవ్వాలని బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి డిమాండ్ చేశారు. తమకు వేతనాలు ఇవ్వకుండా మున్సిపల్ కమిషనర్ వేధింపులకు గురి చేస్తున్నారని పేర్కొంటూ నిరసన వ్యక్తం చేస్తున్న పారిశుధ్య కార్మికులకు మల్లారెడ్డితో పాటు పలువురు బీజేపీ నాయకులు శుక్రవారం సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడు నెలలుగా కార్మికులకు వేతనాలు ఇవ్వకపోతే వారు ఎలా జీవిస్తారని, కమిషనర్ ప్రతి నెలా తప్పని సరిగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు దొనె నల్లా రామచంద్రారెడ్డి, సీతారామారెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.


బీఆర్ఎస్ నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే వివేకానంద్

తెలంగాణ ప్రజల గొంతుక బీఆర్ఎస్

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దుండిగల్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజల గొంతుకై పుట్టిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, ప్రజల ఆంకాంక్షలను నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దేనని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఈనెల 27న వరంగల్‌లో జరిగే 25వ రజతోత్సవ సభ కోసం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి మున్సిపాలిటీ కార్పొరేటర్లు, పార్టీ డివిజన్ అధ్యక్షులతో పేట్‌బషీరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నీళ్లు, నిధులు, నియామకాల్లో తెలంగాణకు జరుగుతున్న వివక్ష నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001లో కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించారన్నారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలి రావాలని ఎమ్మెల్యే వివేకానంద్ పిలుపు నిచ్చారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ రాజు, తెలంగాణ సాయి

రజతోత్సవ సభను జయప్రదం చేయండి

● ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

గాజులరామారం, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. ఉద్యమకారుడు తెలంగాణ సాయి రూపొందించిన వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్‌ను ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తన కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, వరంగల్ సభకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి వేలాది మంది అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రసాద్, సతీష్, సయ్యద్ రంజాన్, ఎస్‌వీ రావు, నవీన్ పాల్గొన్నారు.

అంబీర్ చెరువు వద్ద ఆక్రమణలను తొలగిస్తాం

● బాచుపల్లి తహసీల్దార్ పూల్‌సింగ్


అంబీర్ చెరువు రోడ్డులో పర్యటిస్తున్న తహసీల్దార్

నిజాంపేట్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): ప్రగతినగర్‌లోని అంబీర్ చెరువును బాచుపల్లి తహసీల్దార్ పూల్‌సింగ్ శుక్రవారం పరిశీలించారు. చెరువు ఆనుకొని అక్రమంగా వెలిసిన షెడ్లను, షాపులను వెంటనే తొలగించాలని ఆర్‌ఐని ఆదేశించారు. చెరువు దగ్గర రోడ్డుకు ఇరువైపులా ఉన్న చికెన్ షాపులను కూడా వెంటనే తీసి వేయాలని షాపు నిర్వాహకులను హెచ్చరించారు. ఆదివారం మాంసం విక్రయించే షాపుల నిర్వాహకులు వాటి వ్యర్థాలను చెరువులో పార వేస్తున్నారన్న స్థానికుల ఫిర్యాదుతో రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగారు. అక్కడి పరిస్థితిని పరిశీలించిన అధికారులు ఆయా షాపులపై చర్యలు తీసుకొనేందుకు కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులతోనూ చర్చించారు. తహసీల్దార్ వెంట డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు, జస్వంత్, సిబ్బంది ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు

దోపిడీ దారులకు వక్ఫ్‌బోర్డు అడ్డాగా మారింది

● మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): దేశంలో వక్ఫ్‌బోర్డు దోపిడీ దారులకు అడ్డాగా మారిందని, అందుకే మోదీ సర్కారు దానిని సవరణ చేస్తోందని బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు అన్నారు. వక్ఫ్ బోర్డు చట్ట సవరణపై డాక్టర్ ఎస్.మల్లారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం చింతల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు మాట్లాడుతూ, హిందూ ఆలయాలు, యూనివర్సిటీలు, కాలేజీలు, మెడికల్ కాలేజీలు పేదలకు విద్య, వైద్యం అందిస్తున్నాయని, వక్ఫ్‌బోర్డు ఎప్పుడైనా ముస్లింలోని పేదలకు ఒక్క రూపాయి సహాయం అందించిందా అని ప్రశ్నించారు. సమావేశంలో బీజేపీ నాయకులు నందనం దివాకర్, విఘ్నేష్, గిరివర్ధన్‌రెడ్డి, బక్క శంకర్‌రెడ్డి, వాసంశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

29న వాహనాల వేలం

పేట్‌బషీరాబాద్,ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): తనిఖీలు, వివిధ కేసుల్లో పట్టుపడ్డ ద్విచక్ర, త్రిచక్ర వాహనాలను ఎక్సైజ్ అధికారులు ఈ నెల 29న వేలం వేయనున్నారు. కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహిస్తామని ఎక్సైజ్ సీఐ యాదయ్య తెలిపారు. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనేందుకు రూ. 2 వేలు చెల్లించి గుర్తింపు కార్డుతో కుత్బుల్లాపూర్ గోదారి హోమ్స్‌లోని ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు. ఏమైనా సందేహాలు ఉంటే ఫోన్ నెంబరు 8712658741ను సంప్రదించాలని సీఐ సూచించారు.


ఉగ్రదాడిలో మృతులకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు


ఉగ్రదాడిపై సూరారం నిరసన తెలుపుతున్న డాక్యుమెంట్ రైటర్లు

ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

జీడిమెట్ల,ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నివాళులర్పించారు. అమాయకుల ప్రాణాలను తీసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే అన్నారు. శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూంనగర్‌లోని సాయిబాబా కల్యాణ మండపంలో ఈనెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాలపై నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

షాపూర్‌నగర్ : పహల్గాంలో ఉగ్రదాడిని ఖండిస్తూ కుత్బుల్లాపూర్, సూరారం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేసే డాక్యుమెంట్ రైటర్లు నల్లబ్యాడ్జీలు ధరించి శుక్రవారం నిరసన తెలిపారు. సూరారం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ముందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్ల సంఘం ప్రతినిధి రవీందర్‌ముదిరాజ్ మాట్లాడుతూ, దేశ భద్రతను చిన్నాభిన్నం చేయాలని ఉగ్రవాదులు చేపట్టిన ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

కొవ్వొత్తుల ర్యాలీ

గాజులరామారం : ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పిలుపుమేరకు పలు కాలనీల ప్రజలు మహదేవపురం చౌరస్తాలో గురువారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించారు. అదే విధంగా గాజులరామారంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.


మహదేవపురంలో కొవ్వొత్తుల ర్యాలీ


గాజులరామారంలో ర్యాలీలో పాల్గొన్న సొంటిరెడ్డి పున్నారెడ్డి



జీడిమెట్ల డివిజన్ అపురూప కాలనీలో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న కాలనీవాసులు

ముగ్గురు వాహనదారులపై కేసులు నమోదు

గాజులరామారం, ఏప్రిల్ 25 (ఆంధ్రజోతి) : షాపూర్‌నగర్‌లో గురువారం రాత్రి వాహన తనిఖీలు చేపట్టిన జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు మైనర్‌తో డ్రైవింగ్ చేయించిన తండ్రితో పాటు మద్యం తాగి వాహనం నడుపుతున్న ఇద్దరు వ్యక్తులపైన కేసులు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. షాపూర్‌నగర్‌కు చెందిన ఓ వ్యక్తి తన కుమారుడు(మైనర్) వాహనం నడుతుండగా వెనకాల కూర్చుని వెళ్తున్నాడు. పోలీసులు అతడిని ఆపి మైనర్‌తో ఎందుకు వాహనం నడిపిస్తున్నావని ప్రశ్నించారు. నా ఇష్టమని, అవసరమైతే తనపై కేసు నమోదు చేయాలని, ఎంత జరిమానా వేసినా కడతానని కొద్ది సేపు హల్‌చల్ చేశాడు. ఇతడితో పాటు మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డ మరో ఇద్దరు వాహనదారులపైనా కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఎల్లమ్మబండలో బాలుడి అదృశ్యం


సాయికిరణ్

జీడిమెట్ల,ఏప్రిల్25(ఆంధ్రజ్యోతి): బాలుడు అదృశ్యమైన ఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మబండలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్లమ్మబండలోని దత్తాత్రేయనగర్‌కు చెందిన నగేష్‌బాబు కుమారుడు సాయికిరణ్(14) స్థానిక ఉన్న పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. ఈనెల 22వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాలుడు తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు అన్నిచోట్లా వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో శుక్రవారం జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశా రు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.